**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/112/2018. తేది:20-07-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ కళాశాల జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఘనంగా 4వ విడత తెలంగాణకు హరితహారం వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీర్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడాలంటే ప్రస్తుత తరుణంలో మొక్కలు నాటడమే శరణ్యమని, ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి వాటిని పెరిగే వరకు కాపాడాలని కోరారు. విద్యార్థి వ్యవహారాల డీన్ డా॥విష్ణువర్థన్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా నాటాలని కోరారు. విస్తరణ సంచాలకులు డా॥రాజిరెడ్డి, పరిశోధనా సంచాలకులు డా॥జగదీశ్వర్‌లు మాట్లాడుతూ తెలంగాణకు హరితహారంవల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు అందే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థిని, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఇంటర్నేషనల్ హాస్టల్ వద్ద సుమారు 500 మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా॥జెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని వారంరోజులపాటు నిర్వహిస్తున్నామని, ఈ హారంతో సుమారు 4వేల నుండి 5 వేల మొక్కలు నాటుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥రాజేశ్వర్ నాయక్‌తోపాటు ఎన్.ఎస్.ఎస్ అధికారులు, 150 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి